17వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
సూర్య
ఎన్టీఆర్ - కృష్ణా
గురువారం 8 ఆగస్టు 2024
పేజీలు 8


డిజిటల్ మార్కెటింగ్‌తో..

# అధిక ఆదాయం

**సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన అవసరం : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**




పెడన, మేజర్ న్యూస్ : ఈ కామర్స్ మార్కెటింగ్‌తో చేనేత వస్త్రాలను విక్రయించడం ద్వారా అధిక ఆదాయాన్ని పొందవచ్చని, అందుకు తగిన రీతిలో ఆయా సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. ఈ మేరకు బుధవారం జాతీయ మిగతా 2లో



నేతన్నల జీవితాల్లో..

# వెలుగులు నింపుతాం

విజయవాడ బ్యూరో, ఆగస్టు 7, మేజర్ న్యూస్ : నెలలో ఒక రోజు అందరం చేనేత వస్త్రాలు ధరించి చేనేత కార్మికుల ప్రగతికి తోడ్పాటును అందిద్దామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా విజయవాడ మేరీస్ స్టెల్లా కళాశాలలో జరిగిన వేడుకల్లో సీఎం పాల్గొన్నారు. ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల మాల్ ను సందర్శించారు. కార్మికుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చేనేత కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. 'టీడీపీ ఆవిర్భావం నుంచి అన్ని వేళలా చేనేతలు అండగా నిలిచారు. చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించడం నా బాధ్యత. మా ప్రభుత్వం చేనేత కార్మికులకు పూర్తి అండగా ఉంటుంది. నాడు స్వాతంత్ర్యోద్యమంలో స్వదేశీ వస్త్రాలను ప్రోత్సహించడం ఒక ఉద్యమంలా జరిగింది. అది అంతిమంగా క్విట్ ఇండియా ఉద్యమానికి దారితీసింది. 2015లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, నాడు సీఎంగా ఉన్న నేను చేనేత అంతర్జాతీయదినోత్సవానికి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలో చేనేత కార్మికులందరికీ ఒక భరోసా కల్పించడం కోసం నేను ఈ రోజు ఇక్కడికి వచ్చానను. గత ప్రభుత్వం నేతన్న నేస్తం అని చెప్పి నేత కార్మికుడికి రూ.24 వేలు ఇచ్చేసి దాంతోనే అంతా బాగుపడిపోతారని అనుకున్నారు. మీకు రావాల్సిన అన్ని రకాల పథకాలను రద్దు చేశారు. ఆప్కో ద్వారా చేసే చేనేత వస్త్రాల కొనుగోళ్లు ఆపేశారు. 2

- చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దుకు ప్రయత్నాలు
- నెలలో ఒక రోజు చేనేత వస్త్రాలు ధరించి నేతన్నలను ప్రోత్సహిద్దాం
- గత ప్రభుత్వం చేనేతలకు ఇచ్చే ప్రోత్సాహకాలన్నీ రద్దు చేసింది
- ఐదేళ్ల పాలనలో ఏ శాఖలో చూసినా విధ్వంసమే కనిపిస్తోంది
- ఫోటోలకు వందల కోట్లు తగలేసిన గత ప్రభుత్వం..చేనేతల సంక్షేమంపై దృష్టి పెట్టలేదు.
- చేనేత కార్మికుల గృహాలకు సౌరవిద్యుత్ సదుపాయం కల్పిస్తాం
- 15 నుండి మళ్లీ అన్న క్యాంటీన్లు
- ప్రాజెక్టుల్లో జలకళ సంతోషకరం
- జాతీయ చేనేత దినోత్సవంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు
- తన సతీమణి భువనేశ్వరికి రెండు చీరలు కొనుగోలు చేసిన సీఎం చంద్రబాబు



**సతీమణి భువనేశ్వరికి రెండు చీరలు కొనుగోలు చేసిన సీఎం**

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మేరీస్ స్టెల్లా కాలేజీలో ఏర్పాటు చేసిన చేనేత ప్రదర్శనను ముఖ్యమంత్రి చంద్రబాబు సందర్శించారు. అక్కడ చేనేత కార్మికులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం తన సతీమణి నారా భువనేశ్వరికి ఉప్పాడ, వెంకటగిరి చీరలు కొనుగోలు చేశారు. తన సతీమణి కోసం ఎన్నడూ చీరలు కొనలేదని, ఎందుకో ఇక్కడికి రాగానే భువనేశ్వరి గుర్తుకు వచ్చారని, అందుకోసం ఆమెకు రెండు చీరలు కొన్నానని సరదాగా అన్నారు. తాను ఎమ్మెల్యే అయినప్పుడు పొందూరు ఖద్దరు బాగా ఇష్టపడేవాడినని గుర్తు చేశారు

## చేనేతకు పూర్వ వైభవం తెస్తాం

- ఈ ప్రభుత్వ హయాంలో చేనేత కార్మికులకు స్వర్ణయుగమే
- నేతన్నల సంక్షేమంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి
- చేనేత కార్మికుల కుటుంబ సభ్యులందరికీ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు
- రాష్ట్ర చేనేత, జౌళిబీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత

7




బిడ్డకు తల్లిపాలు మించిన

## ఔషధం లేదు

ప్రైవేట్ ప్లేస్కూల్స్‌కి ధీటుగా అంగన్‌వాడీలలో మౌళిక వసతులు

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

శాసనసభ్యులు గద్దె రామ్మోహన్

వివరాలు 7లో...



# నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపుతాం..

**విజయవాడ బ్యూరో, ఆగస్టు 7, మేజర్ న్యూస్ :** నెలలో ఒక రోజు అందరం చేనేత వస్త్రాలు ధరించి చేనేత కార్మికుల ప్రగతికి తోడ్పాటును అందిద్దామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా విజయవాడ మేరీస్ స్టెల్లా కళాశాలలో జరిగిన వేడుకల్లో సీఎం పాల్గొన్నారు. ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల మాల్ ను సందర్శించారు. కార్మికుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చేనేత కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. 'టీడీపీ ఆవిర్భావం నుంచి అన్ని వేళలా చేనేతలు అండగా నిలిచారు. చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించడం నా బాధ్యత. మా ప్రభుత్వం చేనేత కార్మికులకు పూర్తి అండగా ఉంటుంది. నాడు స్వాతంత్ర్యోద్యమంలో స్వదేశీ వస్త్రాలను ప్రోత్సహించడం ఒక ఉద్యమంలా జరిగింది. అది అంతిమంగా క్విట్ ఇండియా ఉద్యమానికి దారితీసింది. 2015లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, నాడు సీఎంగా ఉన్న నేను చేనేత అంతర్జాతీయదినోత్సవానికి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలో చేనేత కార్మికులందరికీ ఒక భరోసా కల్పిండం కోసం నేను ఈ రోజు ఇక్కడికి వచ్చానను. గత ప్రభుత్వం నేతన్న నేస్తం అని చెప్పి నేత కార్మికుడికి రూ.24 వేలు ఇచ్చేసి దాంతోనే అంతా బాగుపడిపోతారని అనుకున్నారు. మీకు రావాల్సిన అన్ని రకాల పథకాలను రద్దు చేశారు. ఆప్కో ద్వారా చేసే చేనేత వస్త్రాల కొనుగోళ్లు ఆపేశారు. నూలు, రంగులపై ఇచ్చే రాయితీలు తీసేశారు. అన్ని రకాల రుణాలు తీసేసి చేనేత కార్మికులు పొట్ట కొట్టారు. గత ప్రభుత్వం పోతూ పోతూ చేనేత రంగానికి, కార్మికులకు రూ.266 కోట్లు అప్పు పెట్టి వెళ్లిపోయింది." అని సీఎం విమర్శించారు.





**రుణ మాఫీ చేసి ఆదుకున్నాం :** చరిత్ర ఒకసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. టీడీపీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా చేనేత కార్మికుల కోసం అవిశ్రాంత పోరాటం చేసింద. 2007లో చేనేతలకు రూ.372 కోట్ల రుణాలు మాఫీ చేయకుండా ఆనాటి ప్రభుత్వం మోసం చేస్తే పోరాడాం. మా తమ పోరాట ఫలితంగా 2009లో ముఖ్యమంత్రి రోశయ్య రూ.109 కోట్లు రుణాలు మాఫీ చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే చేనేతలకు రూ.110 కోట్లు రుణాలు మాఫీ చేసి చేనేతలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామన్నారు. 2014లో చేనేతలకు రూ.250 కోట్లు బడ్జెట్ కేటాయించాం. 90,795 చేనేత కుటుంబాలకు వంద యూనిట్లు కరెంటు ఉచితంగా ఇచ్చాం. చేనేత కార్మికులకు చిన్న వయసులోనే అనారోగ్య సమస్యలు వస్తున్నాయని తెలిసీ 50 ఏళ్లకే పింఛన్లు ఇచ్చిన ఘనత కూడా టీడీపీదే. నూలు, రంగులపైన సబ్సిడీ 20 శాతం ఉంటే దాన్ని 40 శాతానికి పెంచాం. మగ్గాలపై 50 శాతం రాయితీ ఇచ్చి రూ.80 కోట్లు ఖర్చు చేశాం. 70 వేల మంది చేనేత కార్మికులకు మోటరైజ్డ్ జకార్డ్ లిఫ్టింగ్ సదుపాయం కల్పించామన్నారు. చేనేత పరిశ్రమ పట్ల, చేనేతల పట్ల మాకున్న శ్రద్ధకు ఇది నిదర్శనం చేనేతలకు ఇచ్చిన అన్ని హామీలు నిలబెట్టుకుంటాం" అని సీఎం స్పష్టం చేశారు.

**బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం :** రాష్ట్రంలో బీసీల రక్షణ కోసం ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకొస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. బీసీల్లో చాలా ఉప కులాలున్నాయని, వారంతా చాల వెనుకబడి ఉన్నారని, ఎక్కువ మంది కుల వృత్తులపైనే ఆధారపడి జీవిస్తున్నారని వారందర్నీ ఆదుకుంటామన్నారు. బీసీ సబ్ ప్లాన్ ద్వారా రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తామని తెలిపారు. తద్వారా బీసీ జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు. స్థానిక సంస్థల్లో మళ్లీ బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు తీసుకొస్తామన్నారు. చట్టసభల్లో వెనుకబడిన వర్గాలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేలా అసెంబ్లీలో తీర్మానం చేస్తామని, ఇది పార్లమెంటులో చట్టమయ్యేంత వరకు బీసీల తరపున పోరాటం చేస్తామని తెలిపారు. నామినేటెడ్ పోస్టుల్లో కూడా బీసీలకు ప్రాధాన్యమిస్తామని చెప్పారు. టీడీపీ రాష్ట్ర పార్టీ అధ్యక్ష, అసెంబ్లీ స్పీకర్ ఇద్దరూ బీసీలేనని గుర్తు చేశారు.

**ఎక్కడ చూసినా విధ్వంసమే.. :** చేనేత దినోత్సవం సందర్భంగా చేనేతలకు ఎన్నో చెప్పాలని అనుకున్నానని, అడిగినదానికంటే ఎక్కువ ఇవ్వడం తన స్వభావమన్నారు. కానీ గత రెండు నెలలుగా ప్రభుత్వాన్ని చూస్తుంటే బాధేస్తోందని చెప్పారు. రాష్ట్ర ఖజానాను గత ప్రభుత్వం దివాలా తీయించిదన్నారు. రూ.10లక్షల కోట్లు అప్పు పెట్టిందని, దానికి వడ్డీ, అసలు చెల్లించడానికే ప్రతి యేటా రూ.80వేల కోట్లు కావాలన్నారు. ఎక్కడ చూసినా విధ్వంసం, వ్యవస్థలను సర్వనాశనం చేశారన్నారు. ప్రభుత్వంలో ఇప్పుడు చూస్తున్న ఇబ్బందులను తన అనుభవంలో ఎన్నడూ చూడలేదన్నారు. అయినా సరే ఇబ్బందులున్నాయని వెనుకడుగు వేయబోయమన్నారు. సంపద సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం తొలి రోజే 5 హామీల అమలుపై సంతకాలు చేశానని తెలిపారు. 65 లక్షల మందికి ప్రతి నెలా రూ.2,737 కోట్లు పింఛన్లు చెల్లిస్తున్నామని, రాబోయే ఐదు ఏళ్లలో పింఛన్ల కిందే ప్రభుత్వం రూ.1.65 లక్షల కోట్లు పంపిణీ చేయబోతోందన్నారు.

**త్వరలో చేనేత సహకార సంఘాల ఎన్నికలు :** 'రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాల పాలకమండళ్ల కాల పరిమితి ముగిసిపోతుందని, త్వరలోనే వాటికి ఎన్నికలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. అయితే చేనేత రంగ అభివృద్ధి కోసం మేలు చేసేవారినే మీరు సభ్యులుగా ఎన్నుకోవాలని చేనేత కార్మికులకు సూచించారు. రాష్ట్రంలో 100 ఆప్కో షో రూములున్నాయని, గత ప్రభుత్వం పెట్టిన ఆప్కో బకాయిలు కూడా త్వరలో చెల్లిస్తామన్నారు. చేనేతల ప్రతి ఇంటికి సౌర విద్యుత్తు సదుపాయం కల్పిస్తామన్నారు. చేనేత కార్మికులకు పైసా ఖర్చు కాకుండా పీఎం సూర్య ఘర్ పథకం కింద ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తామన్నారు. అవసరాలకు పోను మిగిలిన విద్యుత్ ను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. అన్ని వేళలా తనకు పార్టీకి అండగా ఉన్న చేనేత కార్మికులు తన ఆత్మబంధువులన్నారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ భారంగా ఉందని, దాన్ని తొలగించాలని చేనేత కార్మికులు కోరుతున్నారని, కేంద్రం, జీఎస్టీ కౌన్సిల్‌లో కూడా ఈ విషయాన్ని ప్రస్తావించి జీఎస్టీ తొలగించేలా చేస్తామన్నారు. ఒకవేళ కేంద్రం జీఎస్టీ తొలగించడానికి ముందుకు రాకపోతే చేనేతలు చెల్లించే జీఎస్టీ మొత్తాన్ని వాళ్లకు రాష్ట్ర ప్రభుత్వమే రియింబర్స్ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. చేనేత కార్మికులకు ఆరోగ్య బీమా చేయిస్తామని దానికి రూ.10 కోట్లు అవసరమవుతుందని అధికారులు అంటున్నారని, ఈ కార్యక్రమం కూడా చేపడతామన్నారు. రాష్ట్రంలో 64 చేనేత క్లస్టర్ల అభివృద్ధికి సమగ్ర విధానం తీసుకొస్తామన్నారు. 92,724 మంది చేనేతలకు 50 ఏళ్లకే పింఛను అందిస్తున్నామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు ఆలోచన తీరు మారుతోందని, ఒకప్పుడు అందరూ ఇండస్ట్రియల్ కాటన్ దుస్తులు ధరించేవారని, ఇప్పుడు ఖద్దరు, చేనేత దుస్తులు ధరించాలని ముందుకొస్తున్నారని దీన్ని మనం ఒక అవకాశంగా తీసుకుని సరైన డిజైన్లు రూపొందించి మన ప్రతిభ నిరూపించుకుని అధిక ఆదాయం పొందే స్థితికి చేరుకోవాలన్నారు. ఈ చేనేత పరిశ్రమకు చేయూతనిచ్చే బాధ్యత ప్రభుత్వానిదన్నారు.



**బుధవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా విజయ వాడలోని మేరీస్ స్టెల్లా కాలేజీ ఆడిటోరియంలో జరిగే ప్రత్యేక వేడుకల్లో పాల్గొనేందుకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుకి స్వాగతం పలుకుతున్న ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన**

## విజయ బ్లడ్ బ్యాంక్‌ను ప్రారంభించిన బండి రామకృష్ణ

**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని ఐదు రోడ్ల సెంటర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన విజయ బ్లడ్ బ్యాంకును ప్రారంభించిన మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ దాతలు ద్వారా సేకరించిన రక్తాన్ని పరీక్షించి అవసరమైన వారికి ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు రక్తాన్ని అందిస్తారని మచిలీపట్నంలో మరో బ్లడ్ బ్యాంక్ ని ఏర్పాటు చేయడం ప్రజల అవసరార్థం చాలా ఉపయోగకరమని అన్నారు. అన్ని అనుమతులతో అన్ని రకముల అత్యధిక పరికరాలతో రక్తంలో ఉండే వివిధ రకాల కణాలను వేరు చేసి అవసరమైన వారికి అందుబాటులో ఉంచేందుకు ఈ రక్త కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ముఖ్యంగా కరోనా లాంటి సమయంలో ప్లాస్మా అందుబాటులో లేక చాలామంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందని ఈ రక్త శుద్ధి కేంద్రాల్లో ప్లాస్మాతోపాటు రక్తకణాలు ప్లేట్లెట్స్ విడివిడిగా సేకరించి రోగికి అవసరమైన మేరకు అందించడం ద్వారా రోగి త్వరగా కోలుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందుతారని అన్నారు. రక్తదానం అంటే ఒక మనిషికి ప్రాణదానం చేసినట్టే అని ప్రతి ఒక్కరు రక్తదానం చేసి మరో వ్యక్తి ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని అన్నారు. జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు మాట్లాడుతూ విజయ బ్లడ్ బ్యాంక్ ను మచిలీపట్నం ప్రజలకు సేవలందించాలనే మానవతా కోణంతో ప్రతినిధులు మచిలీపట్నంలో ఏర్పాటు చేశారని జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకృష్ణ చేతులమీదుగా ప్రారంభించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ, జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు, విజయ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు, రక్త పరీక్ష నిపుణులు తదితరులు పాల్గొన్నారు.



# డిజిటల్ మార్కెటింగ్‌తో అధిక ఆదాయం






(మొదటిపేజీ తరువాయి)

చేనేత దినోత్సవమును పురస్కరించుకొని జిల్లా చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో పెడన పట్టణంలోని పోలవరపుపేట, శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవాంగ ప్రార్థన మందిరంలో కార్యక్రమం నిర్వహించారు. తొలుత చేనేతకు సంబంధించిన అనుబంధ వృత్తి పరికరాలను పరిశీలించారు అనంతరం మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ చేనేత కళాకారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒకప్పుడు వస్త్ర పరిశ్రమలో భారతదేశం ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిందని, అయితే నాటి బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశం నుంచి పత్తి, ఇతర ముడి సరుకులను ఇంగ్లాండ్ కు తరలించి, అక్కడ తయారైన వస్త్రాలను ఇక్కడకు దిగుమతి చేసుకొని మనకు అమ్మేవారని, జాతిపిత మహాత్మా గాంధీ దీనిని వ్యతిరేకించి స్వదేశీ ఉద్యమంతో స్వదేశీ వస్త్రాల ప్రాముఖ్యతను తెలియజేశారని నాటి చరిత్రను గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో చేనేత కార్మికులు నాణ్యమైన వస్త్రాలను తయారు చేస్తున్నప్పటికీ వాటిని మార్కెట్లో అమ్ముకోవడం కీలక అంశంగా మారిందన్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లి వ్యాపారం చేసుకోకుండానే అమెజాన్, ఫ్లిప్కార్ట్, మింత్ర వంటి వెబ్ సైట్ల ఈ కామర్స్ మార్కెటింగ్ తరహాలో ఇక్కడ తయారు చేసిన వస్త్రాలను ఆన్లైన్ ఆర్డర్ ద్వారా ఇతర దేశాలకు అమ్మకాలు చేసే విధంగా వినూత్నంగా ఆలోచించాలని సూచించారు. ఈ క్రమంలో సమాజ అభిరుచికి తగ్గట్టుగా నూతన డిజైన్లతో వస్త్రాలను తయారు చేసే విధంగా చేనేత కార్మికులకు శిక్షణ తరగతులను నిర్వహించేందుకు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ చేనేత ఉత్పత్తుల వినియోగం, చేనేత కార్మికులను ప్రోత్సహించడంలో భాగంగా జాతీయ చేనేత దినోత్సవంను జరుపుకుంటున్నట్లు తెలిపారు. దీనిని వారసత్వంగా ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చేనేత సహకార సంఘాలకు అన్ని బకాయిలను చెల్లించిందని, తర్వాత వచ్చిన ప్రభుత్వం సబ్సిడీ పథకాలను నిలుపుదల చేసి చేనేత కార్మికులను పట్టించుకోలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమ అభివృద్ధికి కట్టుబడి ఉందని, ప్రస్తుత బకాయిల చెల్లింపునకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బందరు ఆర్డీవో ఎం వాణి, రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, రాష్ట్ర బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి గురుమూర్తి, విఘ్నేశ్వర సొసైటీ మాజీ అధ్యక్షుడు యడ్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పనులను వేగవంతంగా నిర్ణీత కాలంలో పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం అప్పగించిన పనులను నాణ్యత ప్రమాణాలు విధిగా పాటిస్తూ వేగవంతంగా నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కాంట్రాక్టర్లకు సూచించారు. బుధవారం ఉదయం పంచాయతీ రాజ్, జలవనరుల శాఖలు, గ్రామీణ నీటి సరఫరా(ఆర్డబ్ల్యూఎస్) విభాగంలలో చేపట్టిన వివిధ రకాల పనులకు సంబంధించిన కాంట్రాక్టర్లు, సంబంధిత శాఖల ఇంజనీర్లతో జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలు, మీకోసం సమావేశ మందిరం, జడ్పీ మీటింగ్ హాలులలో వేరువేరుగా సమావేశాలు నిర్వహించి పనుల పురోగతిపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీ లాడ్స్, డి ఎం ఎఫ్, సి ఎస్ ఆర్, పి ఎం జి ఎస్ వై తదితర ప్రభుత్వ నిధులతో మంజూరై చేపట్టిన పనులను తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలతో సకాలంలో పూర్తి చేయాలన్నారు. నిధుల కొరత లేదని పూర్తి చేసిన పనులకు ఎప్పటికప్పుడు సకాలంలోనే చెల్లింపులు చేస్తామన్నారు. ఇందుకోసం సంబంధిత శాఖల ఇంజనీర్లు పనులు పూర్తికాగానే ఎలాంటి అలస్యం చేయకుండా పనుల రికార్డింగ్, చెక్కు మెజర్మెంట్, బిల్లు పాస్ ఆర్డర్, అప్లోడ్ వెంట వెంటనే చేపట్టి పూర్తి చేయాలన్నారు. ఏదైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని సూచిస్తూ అటువంటి వాటిని ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామ న్నారు. ఏదైనా సమస్య ఉన్నా లేదా ఇంజనీర్లు సరి గా స్పందించకపోయినా గాని, బిల్లు సకాలంలో చెల్లింపు కాకపోయినా గాని తన దృష్టికి తీసుకొని వస్తే వెంటనే వారి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. తన వద్ద ఎప్పుడు రిమోట్ హేమర్ ఉంటుందని దాంతో స్తంభాల పటిష్టతను గమనించడం అన్నారు జరుగుతుందన్నారు. బిల్లులు చెల్లింపు కాలేదని ఇంజనీర్లు వారి చుట్టూ కాంట్రాక్టర్లను తిప్పుకోరాదని హితవుపలికారు. సాగునీటి కాలువలు, మురికి కాలువలు నిర్మాణం లో కొందరు కాంట్రాక్టర్లు 40 శాతం తక్కువకు టెండర్లు వేస్తున్నారని ఆ విధంగా వేయమని ఎవరు చెప్పడం లేదన్నారు. దీనిని బట్టి పరిశీలిస్తే ఎస్ఎస్ ఆర్ ధరలు ఎక్కువ ఉన్నాయా అని అనిపిస్తుందన్నారు. ఆ విధంగా తక్కువకు టెండర్లు వేసి కొన్ని పనులు చేసి గిట్టుబాటు కావడం లేదని ఆ తదుపరి పను లు చేయలేమని ఆపేస్తే చాలా తీవ్రంగా పరిగణిస్తామని, టెండర్లు వేసినప్పుడు పోటీపడి గ్రూపులు ఏర్పడి తర్వాత చేయలేమని ఎవరైనా కాంట్రాక్టర్లు చెబితే అటువంటి వారి నుండి పూర్తి మొత్తం వసూలు చేస్తామని హెచ్చరించారు. అక్టోబర్ నెలలో వర్షాలు వచ్చి డ్రైనేజీలు నీరు నిండిపోయి పనులు ముందుకు సాగలేవన్నారు. అందువలన అప్పగించిన పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ సమావేశాలలో జిల్లా పోలీసు అధికారి ఆర్. గంగాధర్ రావు, పంచాయతీరాజ్ ఎస్ ఈ విజయ్ కుమారి, ఈ ఈలు శ్రీనివాసరావు, రమణరావు, డ్రైనేజీ ఈ ఈ విజయ లక్ష్మి, సిపిఓ గణేష్, పంచాయతీరాజ్, జలవనరులు, ఆర్డబ్ల్యూఎస్ శాఖల డిఈలు, ఏఈ లు, పలువురు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## ఘనంగా రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి



పెడన, మేజర్ న్యూస్ : విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ స్వేచ్ఛ భావాలు కలవాలని మాతృ భాషపై ఎంతో అభిమానం కలవాలని బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కెసి. యస్వీ రామారావు అన్నారు. ఈ మేరకు తమ కళాశాలలో రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విశ్వకవి రవీంద్ర నాథ్ ఠాగూర్ గురించి మాట్లాడం చాలా సంతోషంగా ఉందని ఠాగూర్ చిన్నప్పటి నుండి స్వేచ్ఛాభావాలు కలవారని మాతృభాష పై ఎంతో అభిమానం కలవారని సంగీతం, కవిత్వం, బొమ్మలు గీయటం అలవాటుగా చేసుకుని ఎన్నోఉత్తమ రచనలు చేశారన్నారు. ఠాగూర్ విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అనంతరం కళాశాల లైబ్రరీసైన్స్ అధ్యాపకులు పేరిశెట్టి నాగరవి మాట్లాడుతూ రవీంద్రనాథ్ ఠాగూర్ వారు ప్రతిఒక్కరూ ఆడుతూ-పాడుతూ-స్వేచ్ఛగా ఆనందంగా విద్యార్థులు విద్యని అభ్యసించాలనే భావనతో శాంతి నికేతన్ ను స్థాపించారని విజయవంతంగా నిర్వహించారు ఠాగూర్ అని, వారు వ్రాసిన గీతాంజలి అనే కావ్యానికి నోబుల్ బహుమతి అందుకున్నారని, మనమందరం పాడుకునే జాతీయ గీతం" జనగణమన "ను రచించిన మహనీయుడు రవీంద్రనాథ్ ఠాగూర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని సందేశాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సైదా, రూపానాగశ్రీ, గంగాధర్, రాజ్యలక్ష్మి, దుర్గ, మధులత, ఉదయభాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలి బుద్ధ ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బచ్చు రాజా, యువ నాయకుడు వెంకటేష్



కోడూరు, మేజర్ న్యూస్ : మండలంలోనే కాక అవనిగడ్డ నియోజకవర్గం వ్యాప్తంగా జనసేన పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ అనతికాలంలోనే ప్రముఖ పారిశ్రామికవేత్త బచ్చు రాజా తనయుడు యువ నేత వెంకటేష్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. విజయవాడలో అవనిగడ్డ నియోజకవర్గం శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్‌ను, మండలి వెంకట్రామ్‌ను బుధవారం మర్యా దపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల కాలంలో జనసేన పార్టీ నిర్వహించిన క్రియాశీలక సభ్యత్వ మహా యజ్ఞంలో కోడూరు మండలంలో అత్యధికంగా 612 సభ్యత్వాలు చేసి పార్టీ కోసం అనుక్షణం పాటుపడుతున్న బచ్చు వెంకటేష్ ను మండలి బుద్ధ ప్రసాద్, వెంకట్రామ్ లు ప్రత్యేకంగా అభినందించారు.

## కాలవలు శుభ్రం చేసిన జై భీమ్ రాష్ట్ర మహిళా సంఘం




కంచికచర్ల ఆగస్టు 7 మేజర్ న్యూస్ : గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు స్థానిక అంబేద్కర్ కాలనీ లో కాలవలు లేక కొన్ని ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. దీంతో జై భీమ్ మహిళా సంఘం వారు ముంపు గురైన ప్రాంతాల్లో వర్షపు నీరు పారుదలయ్యేలా కాలవల శుభ్రం చేశారు. జై భీమ్ మహిళా సంఘం అధ్యక్షురాలు జోజి మేరీ, కమిటీ సభ్యులు కలిసి కాలవలు పారుదల లేక వర్షపు నీరు నిలిచిపోయాయో అక్కడ వారు శ్రమదానంతో శుభ్రం చేశారు. పొలుగు,పారలతో మహిళలు అందరూ కలిసి కాలవలు బాగు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ విషయమై కమిటీ సభ్యులు మాట్లాడుతూ స్థానిక పంచాయతీ పరిధిలో ఈ పరిస్థితి రావడం బాధాకర విషయం అన్నారు. ముంపునకు గురి అయిన ప్రాంతాలను తక్షణమే శుభ్రం చేయాలని పంచాయతీ అధికారులకు సంఘం ద్వారా సూచించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మేరీ, ఈశ్వరి,జ్ఞాన సుందరి,సునీత బుజ్జి,అక్కమ్మ, పద్మ,సంధ్య, నాగలక్ష్మి, దుర్గ, అంబేద్కర్ కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా రిజా ఫాతిమా పుట్టినరోజు వేడుకలు



నందిగామ, ఆగస్టు 7, మేజర్ న్యూస్: పట్టణానికి చెందిన ప్రముఖ గౌస్ హెవీ మోటార్ డ్రైవింగ్ స్కూల్ అధినేత గౌస్ రెడీమేడ్స్ మల్టీ బ్రాండ్ హౌస్ రెడీమేడ్ షోరూంల అధినేత పఠాన్ గులాం గౌస్ పుత్రిక రిజా ఫాతిమా పుట్టినరోజు వేడుకలను శాసనసభ్యు రాలు తంగిరాల సౌమ్య చేతుల మీదుగా పుట్టినరోజు వేడుకల కార్యక్రమం నిర్వహించారు సౌమ్య స్వీట్స్ ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తండ్రి బాటలో పయనిస్తూ ఉండాలని ఆమె ఆకాంక్షించారు అనంతరం ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. అనంతరం శ్రీ చైతన్య స్కూల్‌లో ప్రిన్సిపల్ టీచర్స్ ఆధ్వర్యంలో పాఠశాలలో ఘనంగా పుట్టినరోజు కార్యక్రమం నిర్వహించారు అనంతరం విద్యార్థులందరికీ మిఠాయిలు పంచి పెట్టారు.



## శామ్‌సంగ్ నుంచి ఇండియా నిర్దిష్ట ఏఐ వాషింగ్ మెషీన్లు

విజయవాడ, మేజర్ న్యూస్ : భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్, భారతీయ మార్కెట్ కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన దాని రాబోయే ఏఐ-ఆధారిత లాండ్రీ స్పెషలిస్ట్‌ను ప్రవేశపెట్టింది. శామ్‌సంగ్ ఈ తాజా ఆవిష్కరణతో భారతీయ కస్టమర్లకు వాషింగ్ అనుభవాన్ని మార్చడానికి సిద్ధంగా ఉంది. రోజువారీ దినచర్యలలో అత్యాధునిక సాంకేతికతను సజావుగా అనుసంధానించే దాని సామర్థ్యంతో, ఏఐ శక్తితో కూడిన కొత్త వాషింగ్ మెషీన్ ప్రక్రియను సరళంగా, మరింత ప్రభావవంతంగా చేయడం ద్వారా లాండ్రీలో గొప్ప మార్పులకు హామీ ఇస్తుంది. శామ్‌సంగ్ సౌలభ్యాన్ని పునరుద్ధరించాలని, కస్టమర్లకు తక్కువతో ఎక్కువ కాలం మన్నే సామర్థ్యాన్ని అందించాలనే లక్ష్యానికి ఈ ఆవిష్కరణ అనుగుణంగా ఉంది.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులకు జరిమానా

విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ : నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వీ.రాజ శేఖర బాబు వారి ఆదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో బుధవారం తేదిన 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 16 కేసులలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులను సంబంధిత ఆరవ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి జి.లెనిన్ బాబు, 3 మంది వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.15,000/- చొప్పున, మిగిలిన 13 మందికి ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తెలియజేశారు.

## కేరళ వయనాడ్‌లో వరద బాధితులని ఆదుకోవాలి



నందిగామ, ఆగస్టు 7, మేజర్ న్యూస్: కేరళ రాష్ట్రంలో వరద బాధితులకు విరాళాలు సిపిఎం పార్టీ నాయకులు సేకరించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నందిగామ కార్యదర్శి కే గోపా ల్ మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో వయనాడ్ వరదలకు కొట్టుకుపోయిన అనేకమంది ప్రజలు మరణించడం జరిగింది. మరణించిన కుటుంబాల్ని ఆదుకోవాలని సిపిఎం విరాళాల సేకరణ పిలుపులో భాగంగా బుధవారం నందిగామ పట్టణంలో డోర్ టు డోర్ క్యాంపెన్లో నిర్వహించారు. ప్రజ లందరూ కూడా సహకరించి కేరళ రాష్ట్రంలో వరద బాధితులను ఆదుకో వాలని సీపీఎం పార్టీ నాయకులు ప్రజల్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు గోపి నాయక్,ఏవి నారాయణ,షేక్ హుస్సేన్, చనుమోలు మొగిలమ్మ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే విద్యా కమిటీ చైర్మన్‌ల ఎన్నిక



అవనిగడ్డ మేజర్ న్యూస్ : బుధవారం విద్యా కమిటీ చైర్మన్‌ల ఎన్నిక జరగనుందని మండల విద్యాశాఖ అధికారి ఎన్ శివశంకర రావు మంగళవారం తెలిపారు. విద్యా కమిటీ చైర్మన్‌లను స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీగా మార్చడం జరిగిందని ఎంఈఓ అన్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలోని అవనిగడ్డ మండలంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలకు మండల విద్యాశాఖ అధికారిగా సర్వం సిద్ధం చేసినట్లు ఎంఈఓ చెప్పారు. అవనిగడ్డ మండలంలో మొత్తం 27 పాఠశాలలు ఉన్నాయని, అందులో 17 ఎలిమెంటరీ పాఠశాలలు కాగా, 4 యుపి పాఠశాలలు, 4 హైస్కూల్స్ ఉన్నాయన్నారు. ఈ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక పాఠశాలలను గుర్తించి శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా పోలీసుల వారికి ముందస్తుగా సమాచారం అందించినట్లు చెప్పారు. ఈ ఎన్నికల కోసం ఇప్పటికే పాఠశాలల్లో ఓటర్ల జాబితా తయారు చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.

## గ్రేడ్-2 పంచాయితీ అధికారిగా బట్టు అనిత



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పులిగడ్డ పంచాయితీ కార్యదర్శిగా బట్టు అనిత బాధ్యతలు చేపట్టారు. చల్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బట్టు అనిత ప్రమోషన్‌పై గ్రేడ్ 2 పంచాయితీ అధికారిగా బదిలీపై పులిగడ్డ రాగా, బుధవారం ఆమె బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వైరా ఏటికి భారీగా వరద నీరు



**నందిగామ, ఆగస్టు 7, మేజర్ న్యూస్:** మండలం లోని దామలూరు కూడలి వద్ద వైరా ఏటికి భారీ వరద నీరు చేరడంతో జలకల సంతరించుకుంది. అల్పపీడనద్రోనితో ఎగువన కురిసిన వర్షాలకు పలు డ్యాములు నీటిని విడుదల చేయడంతో వైరా ఏటికి భారీగా నీరు చేరింది. కూడలి కాలేజీపై నాలుగు అడుగుల ఎత్తులో వరద నీరు పొంగిపొర్లుతుంది. నందిగామ వీరులపాడు, తెలంగాణ రాష్ట్రాలకు వెళ్లే పలు గ్రామాలకు రాకపోకలు కూడలి వైరా ఏటి వద్ద రాకపోకలు అధికారులు నిలిపివేశారు.

## వైభవంగా గోదాదేవి అమ్మవారి తిరునక్షత్రం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గోదాదేవి అమ్మవారి తిరునక్షత్ర మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయ ఆవరణలోని గీతామందిరంలో వేంచ్చేసి ఉన్న గోదాదేవి తిరునక్షత్రం పురస్కరించుకుని బుధవారం అమ్మవారికి విశేష పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త యర్రంశెట్టి శ్రీహరిబాబు దంపతులు చెన్నగిరి ఆదిశేష దంపతులు కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి నూతన వస్త్రాలు బహుకరించారు. అనంతరం పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించగా ఆలయ ప్రధాన అర్చకులు దివి నరసింహామూర్తి ఆద్వర్యంలో అమ్మవారికి విశేష అర్చనలలో భాగంగా సహస్ర నామాలతో కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేక అలంకారం నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## కలెక్టర్ ఆదేశాలతో శిలాఫలకం తొలగింపు



**నందిగామ, ఆగస్టు 7, మేజర్ న్యూస్:** మండలంలోని కొండూరు గ్రామంలో గత ప్రభుత్వంలో ప్రభుత్వ నిధులతో గ్రామ సచివాలయం నిర్మించి వైయస్సార్ పార్టీ నాయకులు దేవినేని రామారావు నాగేశ్వరరావులు వారి సొంత డబ్బులతో నిర్మించినట్లుగా భవన నిర్మాణ నిర్వాహకులు అంటూ ఒక శిలాఫలకాన్ని వేసుకుని ఉన్నారు. అవన్నీ రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా ప్రోటోకాల్ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నవి కాబట్టి జూన్ 20న జిల్లా కలెక్టర్‌కి కొండూరు గ్రామ మాజీ సర్పంచ్ తోట నాగమల్లేశ్వరరావు ఫిర్యాదు చేయగా ఫిర్యాదులో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఆ యొక్క శిలాఫలకాన్ని సచివాలయ అధికారులు తొలగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో కష్టపడి పనిచేస్తాం





### రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి చంద్రబాబు కష్టపడుతున్నారు

### నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో తీసుకువెళ్తా

### ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, ఆగస్టు 7, మేజర్ న్యూస్:** రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. వీరులపాడు మండలం జయంతి గ్రామంలో ఎస్డీఏ చర్చి సంఘ కాపరి,, సంఘస్తులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సౌమ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పాలన అందించడమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కష్టపడుతున్నారన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. దగా కోరు వైసీపీకి సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. మండలం, గ్రామంలో భారీ మెజారిటీ అందించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తాను ఎన్నికల ప్రచార పర్యటనలో వచ్చిన సందర్భంగా ఫీజు రీయింబర్స్ మెంట్ అందలేదని విద్యార్థులు వినతులు అందజేసారని కూటమి ప్రభుత్వంలో వాటి పరిష్కార దిశగా చర్యలు చేపడతామని సూచించారు. సుమారు ఎనిమిది వందల సభ్యులున్న సెవెంత్ డే అడ్వింటిస్ట్ చర్చి నిర్మాణమునకు నిధులు మంజూరు కొరకు సంఘ కాపరి, సంఘస్తులు విన్నవించగా వెంటనే దాని స్పందిస్తూ సహకారాన్ని అందిస్తానని వారికి హామీ ఇచ్చారు. గ్రామాలతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తాను చిత్తశుద్ధితో పనిచేస్తామని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ, మండల పార్టీ నాయకులు, కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**సరితకు తంగిరాల సౌమ్య 10వేల నగదు ప్రోత్సాహకం**

జయంతి గ్రామంలో పాము సరిత అనే విధ్యార్థికి పదవ తరగతిలో 564 మార్కులు సాధించినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసారు. ఇంకా ఉన్నత చదువులు అభ్యసించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరుతూ, సరితకు ప్రోత్సాహకరంగా తంగిరాల సౌమ్య రూ. 10వేలను అందజేసారు.

## శ్రీ గోదా దేవి అమ్మవారి తిరునక్షత్ర వేడుకలు



**నందిగామ, ఆగస్టు 7, మేజర్ న్యూస్:** పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం ఆండాళ్ళ గోష్టి సభ్యులు ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాముల దివి వంశీ శశి కృష్ణమాచార్యుల పర్యవేక్షణలో వైఖానస సాంప్రదాయ పద్ధతిలో శ్రీ గోదా దేవిఅమ్మవారి తిరునక్షత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తులసి వనంలో జన్మించిన శ్రీ గోదా అమ్మవారి ఉత్సవం, అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, విశేష అర్చనలు పూజలు జరిగాయి. ఆండాళ్ గోష్టి సభ్యుల నాంచార్ తిరువాయి ముడి, తిరుప్పావు పారాయణం చేసిన భక్తుల భక్తి గీతాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

## అన్నా క్యాంటీన్ భవనాన్ని పరిశీలించిన కలెక్టర్ బాలాజీ



**పెడన, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అన్న క్యాంటీన్ త్వరలో ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పట్టణంలో గల అన్న క్యాంటీన్ పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. ఈ మేరకు అన్న క్యాంటీన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ పేదలకు రచత కుదరకే భోజనాన్ని అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఈనెల అన్న క్యాంటీన్లు ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుందని దీనిలో భాగంగా పెడన పట్టణంలో బస్టాండ్ సెంటర్ వద్ద గల గతంలో నిర్వహించిన అన్న క్యాంటీన్లను అన్ని హంగులతో తీర్చిదిద్దుతున్నామని త్వరలోనే ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రారంభమవుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. వెంకట్రామయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మణి,వీఆర్వో ప్రసాదు ఉన్నారు.

## మా భూములకు రిజిస్ట్రేషన్ కల్పించండి

### స్వతంత్రపురం గ్రామస్తుల అభ్యర్థన



**కోడూరు సూర్య న్యూస్ :** మండల పరిధిలోని కోడూరు గ్రామపంచాయతీ శివారు స్వతంత్రపురం గ్రామంలో గల 763/1%లా, 1దీ% భూములలో ఉన్నవారికి గతంలో రిజిస్ట్రేషన్ అయ్యాయని 2015 వ సంవత్సరంలో అప్పటి వీఆర్వో వేణు ఎమ్మార్వో సత్యనారాయణ ఈ భూములకు రిజిస్ట్రేషన్ చేసే సౌకర్యం లేకుండా చేశారు. దీని కారణంగా మేము మా బిడ్డలకు కట్నాలు ఇచ్చుకోలేక, ఆర్థిక ఇబ్బందులు వచ్చినప్పుడు అమ్ముకోవడానికి వీలుపడక అనేక అవస్థలు పడుతున్నాము. కావున కోడూరు మండలం తాసిల్దార్, కృష్ణా జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి మా భూములకు శాశ్వత రిజిస్ట్రేషన్ కల్పించేటట్లు చేయాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో మల్లంపాటి శ్రీమన్నారాయణ, జయలక్ష్మి, సుబ్బారావు, నరసింహారావు, రాంబాబు, మెండు అర్జునరావు, శ్రీనివాసరావు, రమేష్, అన్నం నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నీతి, నిజాయితీతో ప్రజల మన్ననలు




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా భాద్యతలు చేపట్టిన శ్రీనివాస్ నీతి, నిజాయితీతో పనిచేసి ప్రజల మన్ననలను పొంది 2 వ సారి అవనిగడ్డ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన సందర్భంగా బుధవారం జనసేన పార్టీ సీనియర్ నాయకులు, సిద్దినేని ఫౌండేషన్ అధినేత సిద్దినేని అశోక్ నాయుడు, ఎస్ఐ శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సాలువాతో ఘనంగా సత్కరించి మాట్లాడారు. ముందు ముందు ప్రజలకు మరిన్ని సేవలు అందించి మంచి సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పేరు తెచ్చుకోవాలని సిద్దినేని అన్నారు.

# భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని గ్రామాభివృద్ధి ప్రణాళిక రూపొందించండి





## స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో ప్రణాళిక రూపొందించాలి

## ప్రజల సామాజిక అవసరాలను దృష్టిలో పెట్టుకోండి..

## ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. సృజన

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 7, మేజర్ న్యూస్ :** ప్రజలకు పూర్తి మౌళిక వసతులను కల్పించి గ్రామాలను అభివృద్ధి చేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనలను ఆచరణలో పెట్టేందుకు భవిష్యత్ అవసరాలు ప్రజల సామాజిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని గ్రామ సమగ్రాభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన అధికారులను ఆదేశించారు. గ్రామాల సమగ్రాభివృద్ధికి చేపట్టవలసిన ప్రణాళికలపై బుధవారం జిల్లా కలెక్టర్ జి. సృజన కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్‌మెంట్, ఆర్‌డబ్ల్యుఎస్, డ్వామాలకు చెందిన ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేకంగా ప్రస్తావించి దిశ నిర్ధేశం చేయడం జరిగిందన్నారు. గ్రామాలను అభివృద్ధి చేయడంలో అధికారుల ఆలోచన విధానంలో మార్పు రావాలన్నారు. ప్రజల ప్రస్తుత సామాజిక అవసరాలతో పాటు భవిష్యత్ అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలను రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి రాబోయే మూడు సంవత్సరాలలో చేపట్టి పూర్తి చేయాల్సిన పనుల నివేధికను రూపొందించాలన్నారు. మౌళిక వసతులైన రహదారులు, డ్రైయిన్లు, వీధి దీపాలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించి దశల వారిగా కలర్ కోడ్‌లతో ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. ప్రస్తుతం చేపట్టి పూర్తి చేయాల్సిన పనులు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన పనులకు సంబంధించి ప్రాధాన్యత క్రమంలో ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. 2025 మార్చి నాటికి ప్రతి ఇంటికి తాగునీటి కుళాయిలను ఏర్పాటు చేసే లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకోవాలన్నారు. డ్రైయిన్ల నిర్మాణంలో శాస్త్రీయ దృక్పధాన్ని దృష్టిలో పెట్టుకోవాలన్నారు. జాతీయ ఉపాధి హామి పథకం కింద ఈ ఏడాది ఇంకనూ 22 లక్షల పనిదినాల లక్ష్యం ఉందన్నారు. లక్ష్యాన్ని సాధించేందుకు నెలకు 3 లక్షల పని దినాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

ఉపాధి హామి పనులలో కూలీలను పెద్ద ఎత్తున భాగస్వామ్యులను చేసి పని కోరిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని పనుల ప్రగతిని ప్రతి రోజు టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేస్తానన్నారు. ప్రతి మండలానికి కేటాయించే నిధులతో పాటు, డియంఎఫ్ నిధులను కూడా వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల సామాగ్రాభివృద్ధికి ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సేవలందించి అభివృద్ధిలో అధికారులు భాగస్వామ్యులు కావాలని కలెక్టర్ జి. సృజన సూచించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి జె. సునీత, పంచాయతీ రాజ్ ఎస్ఇ అక్కినేని వెంకటేశ్వరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ డివి రమణ, జిల్లా పంచాయతీ అధికారి ఎన్.వి.శివ ప్రసాద్ యాదవ్, డిఆర్‌డిఏ పిడి కె. శ్రీనివాసరావు, రూరల్ డెవలప్‌మెంట్, ఆర్‌డబ్ల్యుఎస్, డ్వామా అధికారులు పాల్గొన్నారు.

## వరద హెచ్చరిక కారణంగా సిబ్బంది మొత్తం

# అప్రమత్తంగా ఉండాలి

### రోడ్డుమీద వర్షపు నీటి నిల్వలు లేకుండా నిరంతరం పర్యవేక్షిస్తుండాలి : కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** బెంజ్ సర్కిల్ వద్ద వరద ముంపుకు గురయ్యే ప్రాంతాలను నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం ఉదయం పర్యటించి పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, రోడ్డుపైన వర్షపు నీటి నిలువలను లేకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రపరుస్తూ ప్రజలకు, ట్రాఫిక్ ఎటువంటి అంతరాయం కలగకుండా, సిబ్బంది నిరంతరం ఫీల్డ్‌లో ఉంటూ చూసుకోవాలి అని అన్నారు. బెంజ్ సర్కిల్ ఫ్లైఓవర్ కింద జరుగుతున్న గ్రీన్ బెల్ట్ పనులను శరవేగంగా పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. తన పర్యటనలో భాగంగా పూర్ణానంద పేట, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం పరిశీలించారు. పూర్ణానంద పేట ప్రాంతంలో పర్యటించి పారిశుద్ధ నిర్వహణ సక్రమంగా జరగకపోవడం గమనించి పారిశుద్ధ కార్మికులు పరిస్థితి నిర్వాహణలో ఎటువంటి అలసత్వం వహించకుండా పారిశుద్ధం పక్కగా నిర్వహించాలని నగరాన్ని అందంగా, ప్రజలను ఆరోగ్యంగా ఉంచేందుకు పారిశుద్ధ నిర్వహణ ఖచ్చితంగా జరగాలని అన్నారు. ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు జరుగుతున్న పనులను పరిశీలించి త్వరితగతిన పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతోపాటు అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) కేవీ సత్యవతి, చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర్ రావు, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి రత్నావళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఏ ఎస్ ఎన్ ప్రసాద్, వి శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, డాక్టర్ రామ కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.








## క్రీడాభివృద్ధికి కృషి చేయాలి

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** స్పోర్ట్స్ క్యాలెండర్ రూపొందించి అమలు చేయడం ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించి, క్రీడాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. జిల్లాలో క్రీడాకారులను ప్రోత్సహించి క్రీడల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థానికంగా స్టేడియం నిర్మాణ పనులు వేగవంతం గావించాలని, క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందించాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. స్టేడియం వద్ద షాపులు నిర్మించి జిల్లా క్రీడాధికార సంస్థకు ఆదాయ వనరులు లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలన్నారు. క్రీడ క్యాలెండర్ రూపొందించి అమలు చేయాలన్నారు. డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీని ఆర్థికంగా పటిష్టం చేసేందుకు పంచాయతీల ద్వారా పన్నుల వసూళ్లలో 3 శాతం స్పోర్ట్స్ సెస్ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఖాతాకు జమ చేసేలా వెంటనే చర్యలు తీసుకోవాలని డిపిఓ ను కలెక్టర్ ఆదేశించారు. కమిటీ వైస్ చైర్మన్, జిల్లా ఎస్పి ఆర్.గంగాధర్ రావు మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించేందుకు శాఖ పరంగా తమ వంతు సహకారం అందిస్తామని, క్రీడారంగంలో కృష్ణాజిల్లా అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తామన్నారు. తొలుత సమావేశంలో కమిటీ సభ్య- కన్వీనర్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కే. ఝాన్సీ లక్ష్మి అజెండా అంశాలు వివరించారు. ఇండోర్ స్టేడియం వద్ద ప్రహరీ నిర్మించవలసిన అవసరం ఉందని కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. కమిటీ సభ్యులు డిఎం అండ్ హెచ్ వో డాక్టర్ జి గీతా బాయి, డిపిఓ ఎస్ వి నాగేశ్వర నాయక్, జిల్లాకు చెందిన క్రీడాకారులు ఎస్. కిషోర్ కుమార్, ఎన్. గాయత్రి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి కే. వెంకట్రావు పాల్గొన్నారు.

## పపంచ ఆదివాసీ దినోత్సవ ఏర్పాట్లు పరిశీలన



**విజయవాడ, మేజర్ న్యూస్ : 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహించే వేడుకలకు సీఎం చంద్రబాబు, మంత్రులు, అధికారులు హాజరు కానున్న దృష్ట్యా చేయవలసిన ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, మున్సిపల్ కమిషనర్ హెచ్.ఎం. ధ్యానచంద్ర, డ్వామా పిడి, ఇన్చార్జి గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి జె సునీత పరిశీలించారు.**

# రాష్ట్రంలో చేనేతకు పూర్వ వైభవం తెస్తాం



**ఈ ప్రభుత్వ హయాంలో చేనేత కార్మికులకు స్వర్ణయుగమే.**

**నేతన్నల సంక్షేమంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి**

**చేనేత కార్మికుల కుటుంబ సభ్యులందరికీ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు**

**చేనేత, జౌళిబీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 7, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో చేనేతకు పూర్వ వైభవం తెచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం కృషిచేస్తోందని రాష్ట్ర చేనేత, జౌళిబీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. బుధవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో నగరంలోని మేరీస్ స్టెల్లా కాలేజీ వద్ద ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత, జౌళిబీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత.. విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామమోహన్, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి కె.సునీత, కమిషనర్ జి.రేఖారాణి, ఆర్కియాలజీ, మ్యూజియమ్స్ కమిషనర్ జి.వాణీ మోహన్ తదితరులు చేనేత వాకథాన్‌ను ప్రారంభించారు. చేనేత వస్త్రాలు ధరిద్దాం.. చేనేత కళను ప్రోత్సహిద్దామంటూ పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి ఎస్.సవిత మాట్లా డుతూ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికుల కుటుంబ సభ్యులందరికీ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. పోగును వస్త్రంగా తయారుచేసి మనిషి మానాన్ని కాపాడుతున్న చేనేత కార్మికులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ హయాం చేనేతకు స్వర్ణయుగమని.. నేత కార్మికులకు రాజయోగమే నన్నారు. చేనేత కార్మికుల కష్టాలపై గౌరవ ముఖ్యమంత్రికి పూర్తి అవగాహన ఉందని.. వారిని అన్ని విధాలా ఆదుకునేందుకు ప్రభుత్వం కృషిచేస్తోంద న్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఆయన నేతన్నలకు పూర్తి ఆసరాగా నిలిచారన్నారు. వారికి సుస్థిర జీవనోపాధికి వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అమలుచేశారన్నారు. అయితే గత కొన్నేళ్లలో నేతన్నలకు సరైన ఆదాయం లేక, వారి ఉత్పత్తులు కొనేవారు లేక వలసపోయే పరిస్థితి వచ్చిందని.. ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కూడా చోటుచేసుకున్నా యన్నారు. నిర్వీర్యమైన చేనేతకు మళ్లీ పూర్వవైభవం తెస్తామని.. నేతన్నలను ప్రోత్సహించే క్రమంలో ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించాలని ఈ సందర్భంగా మంత్రి సవిత పిలుపునిచ్చారు.

### చేనేత కళపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు కృషి

**శాసనసభ్యులు గద్దె రామమోహన్**

విశిష్టమైన చేనేత కళపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు చేస్తున్న కృషిలో భాగంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామమోహన్ అన్నారు. చేనేత ఔన్నత్యాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ఆదరించాలని కోరారు. విదేశీ వస్త్రాలను బహిష్కరించాలన్న లక్ష్యంతో స్వదేశీ ఉద్యమం వచ్చిందని.. 1905, ఆగస్టు 7న విదేశీ వస్త్రాలను బహిష్కరించడంతోపాటూ దేశీయోత్పత్తుల పునరుద్ధరణకు పిలుపునిచ్చిన చారిత్రక ఘటనకు గుర్తింపుగా గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ 2015లో ఆగస్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించారని వివరించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చేనేత కీలకభూమిక పోషించిందన్నారు. అగ్గిపెట్టలో సైతం ఇమిడిపోయే చీరను తయారు చేసిన అద్భుత నైపుణ్యం మన నేతన్నల సొంతమని శాసనసభ్యులు రామమోహన్ అన్నారు. చేనేత వాకథాన్‌లో స్థానిక కార్పొరేటర్ దేవినేని అపర్ణ, ఆప్కో ఎండీ ఆర్.పవనమూర్తి, జాయింట్ డైరెక్టర్లు కన్నబాబు, ఎం.నాగేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా చేనేత, జౌళి అధికారి ఎస్.రఘునందన్, ఎస్ఆర్ఆర్–సీవీఆర్ కళాశాల ప్రిన్సిపల్ కె.భాగ్యలక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డకు తల్లిపాలు మించిన ఔషదం లేదు



**ప్రైవేట్ ప్లేస్కూల్స్‌కి ధీటుగా అంగన్‌వాడీలలో మౌళిక వసతులు**

**అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి..**

**శాసనసభ్యులు గద్దె రామ్మోహన్**

**విజయవాడ తూర్పు మేజర్ న్యూస్ :** పుట్టిన బిడ్డకు తల్లిపాలకు మించిన ఔషదం మరోకటి లేదని రోగనిరోధక శక్తికి తల్లిపాలు ఎంతో దోహదపడుతాయని ప్రతి ఒక్కరు పిల్లలకు తప్పనిసరిగా తల్లిపాలను అందించాలని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దెరామ్మోహన్ అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలు ముగింపు కార్యక్రమానికి తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దెరామ్మోహన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్శంగా ఏర్పాటు చేసిన సభలో శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన నాటి నుండి 6 నెలల పాటు కేవలం తల్లిపాలను మాత్రమే అందించాలన్నారు. 6 నెలల అనంతరం తల్లిపాలతో పాటు అదనపు ఆహారాన్ని అందించాలన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డలో రోగనిరోధక శక్తి కలిగి ఆరోగ్యవంతంగా ఎదగగలుగుతారన్నారు. నేటి సమాజంలో మహిళలు సౌందర్యం తగ్గుతుందనే అపోహతో పాటు బిడ్డలకు చనుబాలు ఇవ్వకుండా పోతపాలను పడుతున్నారన్నారు. పోతపాలు బిడ్డ ఆరోగ్యానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదన్నారు. తల్లిపాలలో ఉండే పోషకాలు తల్లి బిడ్డ ఎదుగుదలపై ప్రభావం చూపుతుందన్నారు. తల్లిపాలలో బిడ్డకు అవసరమైన పుట్టిన బిడ్డకు మొదటి 6 నెలలు ఎంతో కీలకమైన రోజులని శారీరక అవయవాల అభివృద్ధికి అయోడిన్ ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. శిశు మరణాలు, మెంటల్ రిటార్డేషన్, కుంగిపోయిన ఎదుగుదల ఎండిమిక్ గాయిటర్ హైపోథైరాయిడిజం మొదలైన వాటి ప్రమాదం నుండి తల్లిపాలు మాత్రమే బిడ్డకు రక్షణ కల్పిస్తుందన్నారు. తల్లి పాలు బిడ్డకు ఎంతో అమృతంతో సమానమని రోగనిరోధక శక్తి అధికంగా ఉండే తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరమనే విషయం పై మహిళలలో పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిపాలపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. జిల్లా పరిష్యత్ మాజీ చైర్మన్ గద్దె అనూరాధ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు సంపూర్ణ పోష్టికాహారాన్ని అందించాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళా శిశు సంక్షేమం అంగన్‌వాడీల నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను ప్రైవేట్ నర్సరీ స్కూల్స్‌కి ధీటుగా తీర్చి దిద్ది పేద బలహీన వర్గాల చిన్నారులకు ఆరోగ్యవంతమైన పోష్టికాహరాన్ని అందించాలన్న ఆలోచన చేయడం జరిగిందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారిణి జి. ఉమాదేవి మాట్లాడుతూ జిల్లాలోని 1475 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా 10 వేల మందికి పైగా గర్భిణీలకు, 7 వేల మందికి పైగా బాలింతలతో పాటు 7 నెలల నుండి 3 సంవత్సరాల వయస్సు గల సుమారు 97వేల మంది చిన్నారులకు సంపూర్ణ పోష్టికాహారంతో పాటు ఆటపాటలు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. తల్లిపాలు విశిష్టతను చాటిచెప్పేందుకు అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించి వైద్యుల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాల విశిష్టత ఆరోగ్య సంరక్షణ పై అవగాహన కల్పించడంతో పాటు సాముహిక సీమంతాలు నిర్వహించి గర్భిణీలు బాలింతలకు చిన్నారులకు పోష్టికాహార కిట్లను పంపిణీ చేసిన్నట్లు ఆమె తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సాముహిక సీమంతాలను నిర్వహించారు. కార్యక్రమంలో కార్పోరేటర్ ముమ్మనేని ప్రసాద్, మహిళ శిశు సంక్షేమ శాఖ సిడిపివో జి. మంగమ్మ, సూపర్‌వైజర్ రెహన బేగం, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## కేశ ఖండనశాల నాయీ బ్రాహ్మణులకు మేలు చేస్తా



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** కేశ ఖండనశాల నాయీ బ్రాహ్మణులకు మేలు చేస్తామని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. బుధవారం సాయంత్రం మోపిదేవి శ్రీ వల్లీదేవ సేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం కేశఖండనశాల నాయీ బ్రాహ్మణ సంఘ సభ్యులు అవనిగడ్డలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్‌ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి పలు అంశాలను తీసుకువచ్చారు. అనంతరం మండలి బుద్ధప్రసాద్‌ను నియోజకవర్గ యువనాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్‌లను దుసాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రావి రత్నగిరి, సంఘ నాయకులు ఆర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, బాలబాస్కరరావు, ఎం.నాంచారయ్య, వి శివశంకరరావు, శ్రీనివాసరావు, బి వెంకటేశ్వరరావు, ఎ రాంబ్రహ్మం, బి శ్రీకాంత్, ఈశ్వరరావు, ఎం హనుమంతరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కరెంటు షాక తో యువకుడి మృతి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** స్థానిక 51 డివిజన్‌కి చెందిన గంజాల మణికంఠ(21) రామయ్య మెస్ యజమాని ఇంట్లో మార్బుల్ పనులు నిర్వహిస్తున్నాడు. దురదృష్టవశాత్తు మణికంఠకు కరెంట్ షాక్ కొట్టి చనిపోవడం జరిగింది. చనిపోయిన గంజాల మణికంఠకు ఇద్దరు చెల్లెళ్ళు ఉన్నారు. ఆ కుటుంబానికి అతడే జీవనాధారం. మృతుడి బంధువులు మణికంఠ మృతికి ఏకధాటిగా రోదిస్తున్నారు. మృతుడి బంధువులు స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్ వద్ద ఉన్న రామయ్య మెస్, వద్ద ఆందోళన చేపట్టారు. బంధువులు అక్కడే బైఠాయించడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగింది. హోటల్ మూసివేయడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల నిరంతరం పహారా కాస్తున్నారు. తమ కుటుంబానికి న్యాయం చేయాలని హోటల్ వద్ద తీవ్ర ఆందోళన నిర్వహించారు.

## అంతర పంటలతో అధిక లాభాలు



**నూజివీడు, మేజర్ న్యూస్:** అంతర పంటల సాగు విధానం ద్వారా రైతాంగం అధిక లాభాలను అర్జించవచ్చని ఏలూరు జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎస్ రామ్మోహన్ తెలిపారు. నూజివీడు మండలం దేవరకుంట గ్రామంలో పామాయిల్ సాగు, అంతర్ పంటల విధానంపై రైతులకు బుధవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చతురస్రాకార పద్ధతిలో ఆయిల్ ఫామ్ సాగు చేసే విధానంలో వక్క, కోకో, అరటి అంతర్ పంటలుగా సాగు చేయాలన్నారు. ఇలా అంతర్ పంటలను సాగు చేయడం ద్వారా దీర్ఘకాలిక దిగుబడి నిచ్చే ఆయిల్ ఫామ్ తోటలలో లాభాలను అర్జించే విధానాలను వివరించారు. ఏలూరు జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి పి రవికుమార్ మాట్లాడుతూ తోటలు, ఇతర పంటల సాగులో వినియోగించే డ్రిప్ ఇరిగేషన్ పై వివరించారు. డ్రిప్ ఇరిగేషన్ లో ప్రభుత్వం అందించే సబ్సిడీలను రైతులకు తెలియజేశారు. ప్రభుత్వం అందించే సౌకర్యాలను ప్రతి రైతు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ రిటైర్డ్ సైంటిస్ట్ డాక్టర్ కాళిదాసు, నూజివీడు మండలం ఉద్యానశాఖ అధికారి ఆర్ హేమ, ఇతర మండలాల నుండి హాజరైన ఉద్యానశాఖ అధికారులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, ఏకలవ్య ఫౌండేషన్ నుండి సుబ్రహ్మణ్యం, గ్రామ బజార్ యూట్యూబ్ ఛానల్ ప్రతినిధి దుర్గాప్రసాద్, కామవరపు కోటకు చెందిన ఉత్తమ రైతులు ప్రసాద్, అశోక్ కుమార్, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యాలయం పక్కనే స్మశానమా?



**పాఠశాల యాజమాన్యం ఫిర్యాదుతో నిర్మాణం నిలిపివేత ఉత్తర్వులు జారీచేసిన కోర్టు..**

**వత్సవాయి ఆగష్టు 7 మేజర్ న్యూస్ :** మండలంలో భీమవరం గ్రామపంచాయతీ పరిధిలోని చిల్లకల్లు గోపినేనిపాలెం రహదారిలో ఉన్న తక్షశిల విద్యా మందిర్ పాఠశాల పక్కనే స్మశాన నిర్మాణానికి కొందరు యత్నంచడానికి పాఠశాల యాజమాన్యం ఆక్షేపించింది. దీనిపై అధికారులు స్పందించకపోవడంతో చట్టపరంగా చర్యలు చేపట్టింది. చర్యల్లో భాగంగా వేసిన రిట్ పిటిషన్ కు హైకోర్టు నిర్మాణ పనులను నిలిపివేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. పాఠశాల కరస్పాండెంట్ నామన ఉమామహేశ్వరరావు తరపు న్యాయవాది మంచం సత్య సాయి లీల కోర్టులో వేసిన రిట్ ఫిర్యాదు మేరకు కోర్టు ఈ ఉత్తర్వులను వెల్లడించింది. సుమారు రెండు దశాబ్దాల క్రితం "చిలకల్లు – గోపినేని పాలెం" రోడ్‌లో నెలకొల్పిన తక్షశిల విద్యా మందిర్ ప్రస్తుతం 500 మంది విద్యార్థులతో హాస్టల్ వసతితో కూడిన హైస్కూల్ గా కొనసాగుతుంది. ఐదేళ్ల క్రితం పాఠశాల పక్క స్థలాన్ని కొనుక్కున్న వ్యక్తులు అనంతరం దాన్ని స్మశాన వాటిక గా మార్చేందుకు ప్రయత్నించడంతో పాఠశాల యాజమాన్యంతో పాటు తల్లిదండ్రులు కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

దాంతో తాత్కాలికంగా పనులు నిలిపివేశారు. తిరిగి గడిచిన నెల రోజులుగా స్మశాన వాటిక ఏర్పాటుకు అవసరమైన భూమి పనులు జరుగుతుందని గమనించిన యాజమాన్యం అధికారులు దృష్టికి విషయాన్ని తీసుకెళ్ళింది. అయినవారు స్పందించకపోవడంతో హైకోర్టు ద్వారా ఈ రిట్ పిటిషన్ వేసింది. దానికి ఫలితంగా న్యాయమూర్తి నిర్మాణాలను నిలిపివేస్తూ యదాతథ పరిస్థితి కొనసాగించాలని ఉత్తర్వులు ఇచ్చారు. రిట్ పిటిషన్లో జిల్లా కలెక్టర్, తహసిల్దార్, పంచాయతీ కార్యదర్శి, స్మశాన నిర్మాణం చేపట్టిన స్థలం యజమానులను పార్టీలుగా చేశారు. విద్యార్థులు తల్లిదండ్రుల మనోభావాలకు వ్యతిరేకంగా ఈ స్మశాన వాటిక నిర్మాణం ఉందని, కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు రెవెన్యూ అధికారులకు పోలీసు అధికారులకు అందజేయనున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ నామన ఉమామహేశ్వరరావు తెలిపారు.

# సముద్రుడివైపు కృష్ణమ్మ పరుగులు



ఆక్విడేట్ వద్ద పెరుగుతున్న వరద ఉధృతి



ఒడ్డుకు చేరిన పడవలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** కృష్ణమ్మ సముద్రంలో కలిసేందుకు పరుగులు పెడుతుంది. ఎగువ రాష్ట్రాల్లో అధిక వర్షపాతం నమోదు కావడంతో ఎగువన ఉన్న జలాశయాలన్నీ నిండు కుండలా తయారు కావడంతో శ్రీశైలం నుండి నాగార్జున సాగర్‌కు వరద పోటెత్తడంతో నాగార్జున సాగర్ నుండి ప్రకాశం బ్యారేజీకి వరద నీటిని ఇరిగేషన్ అధికారులు విడుదల చేయడంతో ప్రకాశం బ్యారేజి వద్ద గేట్లు మొత్తం అడుగు మేరకు పైకి లేపి 54 వేల పై చిలుకు క్యూసెక్‌ల వరద నీటిని కృష్ణానదికి వదలడంతో కృష్ణమ్మ సముద్రంలోనికి పరుగులు పెడుతుంది.

దేశంలోని లంక గ్రామాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, ఎవరూ వేటకు వెళ్ళవద్దని, గొర్రెలు, మేకలను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలని రెవెన్యూ అధికారులు ఇప్పటికే ఆదేశాలు జారీ చేయడంతో మత్స్యకారులు బోట్లు అన్ని కృష్ణానది వడ్డుకు చేరుకున్నాయి. లంక గ్రామాల్లోని ప్రజలు కృష్ణమ్మకు వరద నీరు వస్తుందని ముందస్తుగా తెలవడంతో అప్రమత్తం అయ్యారు.

# ఇంటర్ విద్యార్థినికి కమ్మవారి ఐక్య సేవా సమితి ఆర్థిక సాయం



**హనుమాన్ జంక్షన్, ఆగస్టు 7, మేజర్ న్యూస్ :** విద్యకు పేదరికం అడ్డు కాకూడదనే ఉద్దేశంతోనే కమ్మవారి ఐక్య సేవాసమితి ఆంధ్రప్రదేశ్ సంస్థను ఏర్పాటు చేసి ప్రతిభ కలిగిన నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ అన్నారు. కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం పొట్టిపాడు గ్రామానికి చెందిన కడియాల భవ్య శ్రీ తన తండ్రి కుటుంబరావు అకాల మరణంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆర్థిక సహాయం అందించవలసిందిగా సమితికి విజ్ఞప్తి ఇచ్చేశారు. సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ, మమతల పందిరి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు లంక రమేష్ పొట్టిపాడు గ్రామంలో భవ్య శ్రీ కుటుంబ సభ్యులను స్వయంగా కలసి 25336 రూపాయలు చెక్కు అందజేయడం జరిగింది. రోడ్డు ప్రమాదంలో గాయపడి గుంటూరు రమేష్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న గుంటూరు జిల్లా గుంటూరుకు చెందిన వైద్య విద్యార్థి నూతలపాటి సాయి శ్రీనివాస్ వైద్య ఖర్చుల నిమిత్తం 1,00,000 రూపాయలు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం చందర్లపాడు గ్రామానికి చెందిన కోమటి నాగ వాసవి ఉన్నత విద్యకు 50336 రూపాయలు. తూర్పుగోదావరి జిల్లా, కొవ్వూరు మండలం, చెడిమి గ్రామానికి చెందిన, పాలడుగుల లక్ష్మీ ఐశ్వర్య ఉన్నత విద్యకు 50336 రూపాయలు. విజయవాడ కండ్రికకు చెందిన కొత్తపల్లి జ్యోతి కి 7000 రూపాయలు. కాకినాడ జిల్లా పెద్దాపురం గ్రామానికి చెందిన గద్దె సాహిత్ ఉన్నత విద్యకు 25336 రూపాయలు అందచేసినట్లు పరుచూరి రామకృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా లంక రమేష్ మాట్లాడుతూ కమ్మవారి ఐక్య సేవా సమితి ఆంధ్ర ప్రదేశ్ ద్వారా నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, నిరుపేదలకు వైద్య సహాయం అందిస్తూ పలువురుకు స్ఫూర్తినిస్తున్నారని సమితి ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు జరగాలని ఆకాంక్షిస్తున్నానని రమేష్ అన్నారు.

## అవనిగడ్డలో 23.8 మి.మీ. వర్షపాతం నమోదు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డలో వేకువ జామున కురిసిన వర్షం 23.8 మి.మీటర్లుగా నమోదు అయ్యింది. ఈ వర్షంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం కాగా, మండల పరిధిలోని పులిగడ్డ మురిడి మహాలక్ష్మమ్మ అమ్మవారి ఆలయంలోనికి వర్షపు నీరు చేరడంతో అమ్మవారికి రోజు వారి పూజలు నిర్వహించేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. లోతట్టు ప్రాంతాలైన లంకమ్మమాన్యం, రాజశేఖరపురం, మండలీపురం, బిసి కాలనీ, 8 వ వార్డు, వీవర్స్ కాలనీ, 9 వ వార్డులోని రహదారులు వర్షపు నీటితో మునిగిపోయాయి. అవనిగడ్డ నుండి బైపాస్ రోడ్డుగా నిర్మాణం చేసిన రహదారి చిందరవందరగా తయారు కావడంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ రహదారిలో కనీసం గుంటలనైనా పూడ్చి వాహనదారులకు, పాదచారులకు ఇబ్బంది లేకుండా లంకమ్మమాన్యం, అశ్వరావుపాలెం ప్రజలతో పాటు పలువురు కోరుతున్నారు.

## పొంగిపొర్లుతున్న లక్ష్మయ్య వాగు



**కంచికచర్ల ఆగస్టు 7 మేజర్ న్యూస్ :** మండలంలోని చెవిటికల్లు గ్రామం లక్ష్మయ్య వాగు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో గ్రామంలోని బీసీ కాలనీలోకి వరద నీరు చేరుకుంది. వరద ప్రవాహం ఉదృతంగా రావడంతో వాగు పొంగి ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తుంది. అధికారులు స్పందించి లక్ష్మయ్య వాగుపై బ్రిడ్జి నిర్మిస్తే తప్ప తమకు ఈ కష్టాలు తీరవని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి నాయకులు మారుతున్నారు మా సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఏదైనా జరగరాని సంఘటన జరిగినప్పుడు మంత్రి స్థాయిలో నాయకులు, జిల్లా అధికారులు వచ్చి హడావిడిగా వచ్చి హామీలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారే కానీ లక్ష్మయ్య వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించి ఈ వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి తక్షణమే స్పందించి చర్యలు చేపట్టి కార్యనిర్వహణ అయ్యేలా చూడాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## మోగులూరు ఎస్సీ కాలనీలోకి వరద నీరు



**కంచికచర్ల ఆగస్టు 7 మేజర్ న్యూస్ :** మండలంలోని మోగులూరు గ్రామంలో గత రెండు రోజులుగా ఎడ తెరిప లేకుండా కురుస్తున్న వర్షాలకు ఎస్సీ కాలనీ ఇళ్లలోకి వరద నీరు చేరింది. అధిక వర్షాలకు ఎగువ నుంచి వచ్చిన వరదకి డొంక కాలువ కట్ట తెగటంతో ఎస్సీ కాలనీ ఇల్లలోకి వర్షపు నీరు చేరింది. అక్కడ నివాసం ఉంటున్న కొన్ని కుటుంబాలు బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని ఎదురుచూస్తున్నాయి.

17వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999